

ఖిలావనపర్తిలో దివ్యాంగుడిని ఓటేయాలని కోరుతున్న నందిని

# అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయండి

- కొప్పుల హయాంలోనే అన్నివర్గాలకు న్యాయం
- రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని
- ధర్మారం మండలం ఖిలావనపర్తిలో పర్యటన
- కేసీఆర్ భరోసా పేరిట మ్యానిఫెస్టోతో ప్రచారం

ధర్మారం ,అక్టోబర్ 26: ధర్మపురి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు 'కేసీఆర్ భరోసా' పేరిట ఎన్నికల మ్యానిఫెస్టోతో గురువారం ఖిలావనపర్తిలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ గెలిస్తే అమలు చేయనున్న పథకాలను వివరిస్తూ ఓట్లడిగారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రి ఈశ్వర్ ప్రజల ఆశీర్వాదంతో 2004 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా గెలిచి ఇక్కడి ప్రజల అభ్యున్నతికి విశేష కృషి చేశారని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ఉచిత పథకాలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రచారంలో గ్రామ సర్పంచ్ సాగంటి తార, ఎంపీటీసీ మోతె సుజాత, ఉప సర్పంచ్ కీసర స్వరూపా రాణి, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, గ్రామ కోఆర్డినేటర్ జంగిలి గట్టు స్వామి, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మోతె అంజయ్య, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు మద్దునాల వెంకటేశ్, మండలాధ్యక్షురాలు గుజ్జేటి కనక లక్ష్మి నాయకులు దేవి లావణ్య, దేవి రేణుక ఉన్నారు.

## పలు గ్రామాల్లో కొప్పుల స్నేహలత ప్రచారం



ప్రచారం చేస్తున్న కొప్పుల స్నేహలత

వెల్గటూర్, అక్టోబర్ 26: చెగ్యాం, తాళ్లకొత్తపేట, శాలపల్లి గ్రామాల్లో ఎల్ఎం కొప్పుల స్నేహలత ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు దావుల లక్ష్మి-ఎల్లయ్య, రామిల్ల లావణ్య-సనీల్, ఉప సర్పంచ్ ధర్మాజీ సతీశ్, మాజీ ఎంపీపీ రంగు సత్తయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ అల్లం దేవక్క, మాజీ సర్పంచ్ బిడారి తిరుమల, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బిడారి తిరుపతి, మహిళ అధ్యక్షురాలు కోమటిరెడ్డి సింధూజరెడ్డి, యూత్ నాయకులు సతీశ్, పసుపులేటి అనిల్, తిరుపతి, బత్తిని భరత్ పాల్గొన్నారు.

## మ్యానిఫెస్టో పంచుతూ.. ఓటు అభ్యర్థిస్తూ

పెగడపల్లి, అక్టోబర్ 26: ఐతుపల్లి, బతికపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రతులను అందజేస్తూ ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జిట్టబోయిన కొండయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ రహీం, పార్టీ గ్రామ అధ్యక్షులు మడిగెల తిరుపతి, ద్యావ వెంకట్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పలుమారు విజయ్‌యాదవ్, నాయకులు గోలి సంజీవరెడ్డి, జెరిపోతుల శ్రీనివాస్, నల్లాల చందు, పొనగంటి రాజయ్య, ఎన్నం శ్రీనివాస్, రాజయ్య, బెదిగం రాజు, ఉప సర్పంచ్ లచ్చయ్య తదితరులున్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించండి

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజల్లో విస్తృతంగా చర్చించండి
- మంత్రి కొప్పుల ఈశ్వర్ దిశానిర్దేశం
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



ధర్మపురి : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, అక్టోబర్ 26: గ్రామాల్లో జరిగిన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలపై విస్తృత చర్చ జరగాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యకర్తలను ఆదేశించారు. ధర్మపురి మండలం పెద్దనక్కలపేట గ్రామం నుంచి 100 మంది దళిత యువకులు గురువారం గొల్లపెల్లి మండల పర్యటనలో ఉన్న మంత్రి ఈశ్వర్‌ను కలిసి ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, గత పాలకుల చేసిన అభివృద్ధిని పోల్చి చూసేలా ప్రజలకు వివరించాలన్నారు. ఏడు దశాబ్దాలుగా పాలించిన కాంగ్రెస్, టీడీపీలు రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశాయన్నారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ గ్రామాల్లో అద్దాల్లాంటి రోడ్లు, పచ్చదనం పరుస్తున్న చెట్లు, దుర్వాసన లేని డ్రైనేజీలు దర్శనమిస్తున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతినెలా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని చెప్పారు. అద్భుతంగా పని చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించేలా అవగాహన కల్పించాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని నెలబెట్టుకున్నదన్నారు. అలాగే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొగిలి శేఖర్ తదితరులున్నారు.

పెగడపల్లి, అక్టోబర్ 26: శాలపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. శాలపల్లి సర్పంచ్ బొడ్డు తార-శంకరయ్య ఆధ్వర్యంలో శాలపల్లి, అడుపపల్లి గ్రామాలకు చెందిన మాజీ ఉప సర్పంచ్ అడుప రవి, పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు రామడుగు మల్లయ్య, నాయకులు అడుప తిరుపతి, శంకరయ్య, రంజిత్, దేవయ్య, ప్రవీణ్, మల్లారెడ్డి, ఆదిరెడ్డి, మహేశ్, సత్తయ్య, మల్లయ్య, శ్రీనివాస్, రాజిరెడ్డి, లింగన్న తదితరులు మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు దావనపెల్లి మల్లేశం, బొడ్డు లింగయ్య, గుర్రాల శంకరయ్య, కాశెట్టి మల్లారెడ్డి, బండారి రాజు, పున్నం సతీశ్ ఉన్నారు.

# దుర్మార్గానికి పరాకాష్ట కాంగ్రెస్

- డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి
- రైతు బంధుపై కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేయడంపై భగ్గుమన్న రైతాంగం
- పలుచోట్ల ఆ పార్టీ దిష్టిబొమ్మల దహనం



ధర్మపురి : బుగ్గారం మండలకేంద్రంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి, అక్టోబర్ 26: రైతుబంధును ఆపాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరాకాష్ట అని డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు పథకాన్ని ఆపేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయడాన్ని నిరసిస్తూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీ బత్తిని అరుణ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, కౌన్సిలర్లు అయ్యోరి వేణు, బండారి అశోక్, వొడ్నాల ఉమాలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనగంటి వెంకటేశ్వరరావు, అక్కనపల్లి సురేందర్, భారతపు గుండయ్య, మురికి శ్రీనివాస్, సయ్యద్ ఆసిఫ్, ఎండీ ఇక్రామ్, ఆకుల రాజేశ్, గడ్డం బాలరాజు పాల్గొన్నారు.

ధర్మపురి, అక్టోబర్ 26: బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తమ బుద్ధి మార్చుకోవాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గాలిపెల్లి మహేశ్, వైస్ ఎంపీపీ సుచేందర్, కో ఆప్షన్ సభ్యుడు రెహమాన్, ఆర్బీఎస్ కన్వీనర్ సత్యనారాయణరావు, నాయకుడు మూల శ్రీనివాస్ తదితరులున్నారు.

పెగడపల్లి, అక్టోబర్ 26: మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, నంచర్ల విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, మార్కెట్ వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులు, సర్పంచులు రాజేశ్వర్‌రావు, లక్ష్మణ్, బాబుస్వామి, సీనియర్ నాయకుడు గోలి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వెల్గటూర్, అక్టోబర్ 26: ఎండపల్లి మండల రాష్ట్ర రహదారిపై తహసీల్దార్ కార్యాలయ చౌరస్తా వద్ద పార్టీ మండలాధ్యక్షులు సింహచలం జగన్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మ్యానిఫెస్టో.. ఇంటింటికీ ఈశ్వరన్న కరపత్రం ఆవిష్కరణ



బీఆర్ఎస్ మ్యానిఫెస్టో-ఇంటింటికీ ఈశ్వరన్న కరపత్రం ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి, అక్టోబర్ 26: 'బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో, కేసీఆర్ బాటలో ఇంటింటికీ ఈశ్వరన్న' పేరుతో ముద్రించిన కరపత్రాన్ని గురువారం ధర్మపురి బీఆర్ఎస్ కార్యాలయంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రతి కుటుంబానికి అవసరమైన పథకాలను సీఎం కేసీఆర్ రూపొందించారన్నారు. అలాగే సీఎం కేసీఆర్ బాటలో ఇంటింటికీ ఈశ్వరన్న కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించడం జరుగుతుందన్నారు. అలాగే మంత్రి ఈశ్వర్ సతీమణి స్నేహలత నిర్వహిస్తున్న ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టారని, చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీ బత్తిని అరుణ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, కౌన్సిలర్లు అయ్యోరి వేణు, బండారి అశోక్, వొడ్నాల ఉమాలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనగంటి వెంకటేశ్వరరావు, అక్కనపల్లి సురేందర్, భారతపు గుండయ్య, మురికి శ్రీనివాస్, సయ్యద్ ఆసిఫ్, ఎండీ ఇక్రామ్, ఆకుల రాజేశ్, గడ్డం బాలరాజు పాల్గొన్నారు.